అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 01 జనవరి 2023 పేజీలు : 04


# ఇదేం ఖర్మ అంటూ.. జనం స్పందించడం లేదు

**- ప్రజాధరణ లేకే అడ్డుకుంటున్నామంటూ మాపై ఆరోపణలు - అర్హులందరికీ పింఛన్లు అందుతాయి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

టీడీపీ నేతలు చేస్తున్న ఇదేం ఖర్మను ప్రజలు నాకెందుకొచ్చిన ఖర్మ అంటూ దూరంగా ఉంటున్నారని, ప్రజా ఆధరణ లేకే తాము అడ్డుకుంటున్నామని మాపై ఆరోపిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో 48వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని వాటినిపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురంనగరంలో టీడీపీనేతలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రజా స్పందన లభించడం లేదన్నారు. దీనిని ఓర్వ లేక వాలెంటీర్లతో ప్రజలను బెదిరిస్తున్నారని సిగ్గు లేకుండా ఆరోపిస్తున్నారని వాలెంటీర్లు బెదిరించే అవసరం తమకేముందని ఆయన ప్రశ్నించారు. టీడీపీని ఆ పార్టీ నేతలను ప్రజలు విశ్వశించడం లేదన్నారు. కుట్రలు, కుతంత్రాలు చేసి అధికారంలోకి రావాలన్నదే వారి ప్రయత్నమని వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు వైసీపీ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికి లబ్ది చేకూరి, ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు. పింఛన్ల రీ వెరిఫికేషన్ జరుగుతుంటే పింఛన్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని, అర్హులైవరికీ పింఛన్లు తొలగించే ప్రసక్తి ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరంలో గత ఐదేళ్ల టీడీపీ పాలనలో నాటి పాలకులు స్వార్థ రాజకీయాలు, గ్రూపు తగాదాలతో కాలం గడిపారు తప్పా ఏ ఒక్క అభివృద్దికార్యక్రమాన్ని చేపట్ట లేక పోయారన్నారు. అయితే మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో తామంతా ఐక్యతతో ముందుకు వెళ్తూ రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్ రెడ్డి తోపాటు పలువురు నేతలు, కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# నేతల్లో కొత్త ఆశలు

**- ఎవరి ఊహల్లో వారు - ఆశల పల్లకిలో అభ్యర్థులు - న్యూ ఇయర్ 2023లో మంచి జరగాలని ఆశాభావం**





**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో**

ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ముందస్తుగా ఎన్నికలు వస్తాయో లేదో గాని ఇప్పుడే ఎన్నికలకు పోతున్నట్లుప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, టీడీపీలు ప్రజల ముందుకు వెళ్తున్నాయి. గడపగడపకు ప్రభుత్వం పేరుతో వైసీపీ ప్రజా ప్రతినిధులు ప్రజల మన్ననలు పొందేందుకు ఇంటింటా తిరుగుతుంటే.. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పేరుతో టిడిపి నేతలు కూడా ప్రజల ముందుకువెళ్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు పోటాపోటీగా విమర్శలు, ప్రతి విమర్శలు చేస్తూ ప్రజలకు దగ్గరయ్యేందుకు యత్నిస్తుంటే.. జనసేన, బిజెపి, సిపిఐ, సిపిఎంలు కూడా తమదైన శైలిలో ప్రజల ముందుకు వెళ్తున్నాయి. పాత సంవత్సరం 2022కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2023కి స్వాగతం పలుకుతూ ఆదివారం తెల్లవారు జామునే న్యూ ఇయర్లోకి ప్రవేశిస్తున్నాం. కొత్త సంవత్సరంలో అందరి జీవితాలు బాగుండాలని ఎవరికి వారు పూజలు, వ్రతాలు చేయడంతోపాటు ఒకరినొకరు ఆశలపల్లకిలో ఊగుతున్నారు. రాజకీయ పార్టీల నేతలు కూడా కొత్త కొత్త ఆశలతో న్యూ ఇయర్పై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 శాసన సభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలకు టికెట్టు ఆశించిన అభ్యర్థులకు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు న్యూ ఇయర్ ఒక పరీక్ష కాలమే అని చెప్పవచ్చు. 2024 ప్రారంభంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ 2023 సంవత్సరంలోనే వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులకు టికెట్లు దక్కుతాయా లేదా అన్నది తేటతెల్లమయ్యే అవకాశం ఉంది. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలతోపాటు 12 శాసనసభ స్థానాలను వైసీపీ చేజిక్కించుకుంది. కేవలం హిందూపురం, ఉరవకొండ శాసనసభ స్థానాలు మాత్రమే టిడిపి చేజిక్కించుకుంది. రాబోయే శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ నువ్వా నేనా అన్న రీతిలో తలపడే అవకాశాలు కనిపిస్తన్నాయి. గత ఎన్నికల తరహాలోనే వైసీపీ అభ్యర్థులు ఏక పక్షంగా మెజార్టీ స్థానాల్లో గెలిచే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. పలు స్థానాల్లో టిడిపి గట్టిగా పోటీ ఇస్తూ తలపడే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఒంటరిగానే బరిలో దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాల్లోని 14 శాసనసభ స్థానాల్లోనూ 2 లోక్ సభ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులే బరిలో దిగే అవకాశం ఉంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల ప్రకారం పొత్తులు లేకుండా వైసీపీ అభ్యర్థులు ప్రతి పక్షంతో నువ్వా.. నేనా అన్న రీతిలో తలపడే అవకాశం కనిపిస్తోంది. వైసీపీలో రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేలు ఎక్కువగా ఉన్నారు. రెండుమూడు స్థానాల్లో రెడ్డి సామాజిక వర్గం కాదని బిసిలకు కూడా ఎక్కువసీట్లు ఇవ్వాలన్న ఆలోచనలో వైసీపీ నేత సీఎం జగన్మోహన్రెడ్డి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు సరిగా లేని చోట కొత్త అభ్యర్థులను బరిలో దింపాలనే ఆలోచనలో కూడా వైసీపీ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ కూడా వైసీపీ అభ్యర్థులకు తలదన్నే గట్టి అభ్యర్థులను బరిలో దింపాలన్న ఆలోచనలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉన్నారు. ఇప్పటి నుంచే అభ్యర్థులను ఎన్నికలబరిలో దించాలన్న ఆలోచనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పావులు కదుపుతూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారని 1 టు1 పేరుతో నాయకులతోమాట్లాడి ఇకమీదే అభ్యర్థులు అధికారికంగా ప్రకటించడమే ఆలస్యం మీరు బరిలోకి దిగండని పలువురు నేతలకు చంద్రబాబునాయుడు ఆదేశాలు ఇస్తుండటం చర్చనీయాంశంగా మారింది. టీడీపీ నేతలకు కొత్త ఉత్సాహం వస్తోంది. ఇదే సమయంలో టిడిపి జనసేనతో పొత్తు కట్టడం దాదాపు ఖాయమనే అభిప్రాయం టిడిపిలో బలంగాప్రచారం సాగుతోంది. ఒకవేళ టీడీపీతో జనసేన పొత్తు కుదిరితే.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, గుంతకల్లు, ధర్మవరం, పుట్టపర్తి శాసనసభ స్థానాలను జనసేన అడిగే అవకాశం ఉంది. ఈ స్థానాల్లో చంద్రబాబునాయుడు అనంతపురం, ధర్మవరం స్థానాలను జనసేనకు కేటాయించినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని టీడీపీలో చర్చ జరుగుతోంది. ఇకపోతే సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలు ఇతర పార్టీలతో పొత్తులు ఉంటాయా.. ఒంటరిగా బరిలోకి దిగుతాయా.. అన్నది ఇప్పుడు చెప్పలేం. సిపిఐ, సిపిఎంలు అనంతపురం అర్బన్స్థానం నుంచి పోటీ చేసే అవకాశాలు లేక పోలేదు. ఏది ఏమైనా రాజకీయ పార్టీల నేతలకు కొత్త సంవత్సరం సరికొత్త ఆశలను రేకెత్తిస్తోందని చెప్పవచ్చు.

# ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు -కలెక్టర్



కలెక్టర్ బసంత్కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి:**

శ్రీసత్యసాయి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2022వ సంవత్సరంలో నూతనంగా శ్రీ సత్యసాయి జిల్లా ఏర్పాటైందని, ఈ సంవత్సరంలో ఎదరైనా చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2023వ సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్థిల్లాల్లన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం పుట్టపర్తిలోని కలెక్టరేట్లో ఉదయం 08:00 గంటల నుండి 10:00 గంటల వరకు కలెక్టర్ మరియు సంయుక్త కలెక్టర్లు అందుబాటులోనే ఉంటారని, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు బొకేలు, స్వీట్బాక్సులు, కేకులు తీసుకురాకుండా గులాబి పువ్వు, మొక్కలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ కోసం విరాళాలు అందించాలని, కరోనా నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కోవిడ్ నిబంధనలను తప్పకపాటించాలన్నారు. కోవిడ్వేళ ప్రజలందరూ భౌతిక దూరం పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని కోరారు.

**రేపు యధాతథంగా "స్పందన" కార్యక్రమం**

ప్రజా సమస్యల పరిష్కరం కోసం ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని జనవరి 02వ తేదిన కలెక్టరేట్లోని స్పందన విసి హాలు నందు యధాతథంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ తెలియజేశారు. కావున ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉదయం 09:30 గంటల నుండి తమ సమస్యలను వివరిస్తూ అర్జీ, ఆధార్ కార్డు నకలు, మరియు ఫోన్ నెంబర్ను అందజేయాలని సూచించారు.

# వార్త న్యూ ఇయర్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనంత, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు




వార్త న్యూ ఇయర్క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో**

పాత సంవత్సరం (2022)కి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం (2023)లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో శనివారం వార్త జాతీయ దినపత్రిక 2023 క్యాలెండర్ను వైసీపీ సీనియర్ నేత అయిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, టిడిపి పొలిట్బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు వేరువేరుగా వార్త క్యాలెండర్ను ఆవిష్కరించి ప్రజలకు న్యూ ఇయర్శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ ఎమ్మెల్యేతో పాటు నార్పల వైసీపీ నేత సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు స్వగృహంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ మంత్రితోపాటు వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అధినేత గాండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. వార్త క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాల్లో అనంతపురం వార్త మేనేజర్ బి.మధుసూధన్, వార్త బ్యూరో ఇన్చార్జ్ ఆర్.భోగేశ్వర్రెడ్డి, ఎడివిటి,అసిస్టెంట్మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.












## రెవెన్యూ, పోలీసు అధికారులపై

# కేసు నమోదు

- జిల్లాలో సంచలనం రేకెత్తించిన కోర్టు ఆదేశాలు
- ఈ నెల 24న తహసీల్దార్, ఇద్దరు ఎస్సైలపై కేసు నమోదు



పుట్లూరు తహసీల్దార్ కార్యాలయం

**తాడిపత్రి, ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా పుట్లూరు మండల తహసీల్దార్తో పాటు ఇద్దరు ఎస్సైలు, ఒక వీఆర్వోపై కేసు నమోదు చేయాలంటూ కోర్టు ఆదేశించడం, ఈ నెల 24న పుట్లూరు పోలీసులు కేసు నమోదు చేయడం సంచలనం సృష్టించింది. సివిల్ వివాదాల్లో పారదర్శకత పాటించకపోతే ఎలాంటి వారికైనా శిక్షతప్పదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని సర్వత్రా చర్చసాగుతోంది.

**:భూ అక్రమాలకు పాల్పడ్డారని అభియోగం**

ఆర్వోఆర్ చట్టానికి విరుద్ధంగా రెవెన్యూ రికార్డులైన వన్బీ, అడంగల్ వహానీల్లో పేరు నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయడాన్ని ఆక్షేపిస్తూ బాధితులు కోర్టును ఆశ్రయించడంతో బాధ్యులైన అధికారులపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. నకిలీ ధ్రువపత్రాలతో ఆన్లైన్ రికార్డుల్లో వివరాలు మార్చి అక్రమాలకు పాల్పడ్డారని బాధిత రైతు చంద్రశేఖర్రెడ్డి తాడిపత్రి కోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాల మేరకు అప్పటి తహసీల్దార్ విజయకుమారి పైనా, వీఆర్వో శివప్రసాద్ రావుపైనా, ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఎస్సైలు వెంకటప్రసాద్, మోహన్కుమార్ గౌడ్లపైనా కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్రెడ్డి తెలిపారు. అయితే తన వద్దకూడా తగిన ఆధారాలున్నాయని, రెవెన్యూ, పోలీసు అధికారులపై కేసు నమోదు చేయడం సమంజసం కాదంటూ నిందితుడిగా పేర్కొన్న మధుసూదన్రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేయడం విశేషం.

















ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ఔషధ నియంత్రణ పరిపాలన
అనంతపురం
వినియోగదారులకు సూచనలు
నూతన సంవత్సర శుభాకాంక్షలు - 2023
- అర్హత కలిగిన డాక్టర్లతోనే వైద్యము చేయించుకోవలెను.
- డాక్టర్ సలహా లేకుండా సొంతంగా ఔషధములు కొని వాడరాదు.
- ఔషధములు కొనుగోలు చేసినప్పుడు తప్పని సరిగా మందు పేరు, బ్యాచ్ నంబరు మరియు ఎక్స్పైరి తేదిలను గమనించి బిల్లు తీసుకొనవలెను.
- డాక్టరు నిర్దేశించిన గడువు వరకు మందులు పూర్తిగా వాడవలెను.
- ఔషధములు పనితీరుపై అనుమానము కల్గిన మరియు మందు రియాక్షన్ వచ్చిన వెంటనే డాక్టరు మరియు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గారిని సంప్రదించవలెను
- మత్తు కలిగించు మరియు మత్తుకు బానిస చేయు ఔషధములను డాక్టరు సలహా లేకుండా వాడరాదు. వాటిని చీటి లేకుండా ఇవ్వమని షాపు వారిని ఒత్తిడి చేయరాదు.
- ఆరోగ్యమైన శరీరము కలిగిన వ్యక్తి సంవత్సరములో నాలుగుసార్లు రక్తదానము చేయవచ్చు, రక్తదానమును ప్రోత్సహించండి.
- ఔషధములలో రేటుపైగాని, నాణ్యతగాని మరియు కొనుగోలులో గాని సమస్యలు, సందేహాలు ఉన్నయెడల డ్రగ్స్ ఇన్స్పెక్టరు గారిని సంప్రదించగలరు.

సందేహాల కొరకు ఫోన్:-08554-245539



## వార్త క్యాలెండర్లను ఆవిష్కరించిన తహశీల్దారు, వైకాపా నాయకులు



నూతన వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**శెట్టూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** శెట్టూరు మండలం తహశీల్దారు కార్యాలయంలో స్థానిక తహశీల్దారు, స్థానిక వైకాపా నాయకుల చేత నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. ఏ ఒక్క విషయాన్నైనా ప్రజలకు చేరవేసేందుకు పత్రికా వ్యవస్థ నిర్భయంగా పనిచేస్తుందని ప్రతి విషయానికి సంబంధించి వార్తా పత్రిక ప్రజలకు వారధిలాగా పనిచేస్తుందని తహశీల్దారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు, గంగన్న తిప్పేస్వామి, మండల వైసిపి యూత్ అధ్యక్షులు, వడ్డే ముత్యాలు, స్థానిక నాయకులు హరినాథ్‌రెడ్డి, అనంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోండి

### మునిసిపల్ చైర్ పర్సన్ పోడరాళ్ల శిల్ప



ట్యాబులు పంపిణీ చేస్తున్న మునిసిపల్ చైర్ పర్సన్

**రాయదుర్గంటౌన్, డిసెంబర్ 31 ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణించడానికి ట్యాబులను సరఫరా చేశారని.. విద్యార్థులు ట్యాబులపై అవగాహన పొంది. ట్యాబులను దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని రాయదుర్గం మునిసిపల్ చైర్ పర్సన్ పోడరాళ్ళ శిల్ప విదా ్యర్థులకు సూచించారు. ఈ సందర్భంగా సీయం విద్యాదీ వెనలో భాగంగా శనివారం రాయదుర్గం పట్టణంలోని కళ్ళీ మఠం మునిసిప ల్ హైస్కూల్ లో ట్యాబుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళ శిల్ప విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ట్యాబులు పంపిణీ చేయడంతో సీయం జగన్‌కు, అలాగే మునిసిపల్ చైర్ పర్సన్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సోమురవి, ఉపాధ్యాయులు రవిబాబు, కమిటి మెంబర్లు భాను, అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి చౌలూరు మధుమతి విరాళం



విరాళం అందచేసిన వారిని సత్కరిస్తున్న దృశ్యం

**లేపాక్షి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి ఆలయానికి సమీపంలో నిర్మిస్తున్న అన్నదాన భవనం నిర్మాణానికి స్వర్గీయ చౌలూరు రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరి వైకాపా నాయకురాలు చౌలూరు మధుమతి, నాగభూషణంరెడ్డి దంపతులు (కెనడా), లక్ష 16 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. అనంతరం దుర్గ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి అంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు రామాంజినేయులు, రాంప్రసాద్, వి.రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాహొన్నూరులో ద్విచక్ర వాహనం చోరీ



ఎస్.షఫి

**బొమ్మనహాళ్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి షఫి అనే వ్యక్తికి చెందిన ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం అపహరణకు గురైందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శుక్రవారం సాయంత్రం ఇంటి వద్ద ద్విచక్ర వాహనాన్ని వదిలామని, శనివారం ఉదయం నుంచి బండి కనపడటం లేదని వెంటనే బొమ్మనహాళ్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ద్విచక్ర వాహనం నెంబర్ ఎపి 02 బిటి 1374 వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని, అధికారులు విచారించి వాహనాన్ని గుర్తించి సహాయం చేయాలని కోరారు. దర్గా సమీపంలో గృహం ఉన్నందున తరచూ ద్విచక్ర వాహనాలు అపహరణకు గురవుతున్నాయని స్థానికులు తెలిపారు. సిసి కెమెరాలను పరిశీలించగా కొంత క్లారిటీ వచ్చిందని, పూర్తి సమాచారం అధికారులు సేకరించి ద్విచక్ర వాహనాన్ని అప్పగించాలని వారు కోరారు. గోబి మంచూరీ వేసుకుని జీవిస్తున్నానని నిరుపేద అయిన నన్ను నా వాహనాన్ని ఎవరు అపహరించుకుపోయారో గుర్తించి వెంటనే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పరిటాల కుటుంబం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకులేదు

### - పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



విలేకర్లతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**రామగిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** పరిటాల కుటుంబం గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని రామగిరి టీడీపీ కార్యాలయంలో జనిగిన విలేఖరుల సమావేశంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నాగేష్‌నాయుడు, నియోజకవర్గ ఎసీ ్స సెల్ ప్రధాన కార్యదర్శి పోతన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్ శీన, నాయకులు ఆనంద్, బ్రహ్మ, గుర్రం శీన, ఎంపిటిసి శ్రీనివాసులు, రఘురాములు, ఓబుళపతి, గంగిరెడ్డి, చంద్రమోహన్ మాట్లాడారు.. పరిటాల శ్రీరామ్ ఆవేశంగా మాట్లాడారనిపోలీసులు కేసులు పెడితే అది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పరిటాల శ్రీరామ్ ఎవరిని దూషించలేదు. వారు చేసిన విమర్శలకు ప్రతిస్పందించారు. వీటికే కేసులు బనాయిస్తే వైసీపీ నాయకులు మాట్లాడుతున్న మాటలకు ఎన్ని కేసులు పెట్టాలి, వాటికి స్టేషన్‌లు కావాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి బహిరంగంగానే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, కించపరిచే విధంగా మాట్లాడడం చేశారన్నారు. వాటిపై ఫిర్యాదు చేఇసన ఏ రోజైనా కేసులు పెట్టారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సోదరుడు రాజారెడ్డి గన్‌పట్టుకుని హల్‌చల్ చేస్తే ఏమి చేశారని, మరో సోదరుడు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడపై చేసిన వ్యాఖ్యలకు ఎన్నికేసులు బనాయించారని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఎన్నో జరిగాయన్నారు. టీడీపీ నాయకులు, పరిటాల కుటుంబం శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చేయలేదని, ఇప్పటికైనా పోలీసులు న్యాయమేమన్నది పరిశీలించాలన్నారు.

## రసాభాసగా కౌన్సిల్ మీట్



చైర్‌పర్సన్ పోడియం ముందు నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

**హిందూపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** హిందూపురం కౌన్సిల్ సమావేశం శనివారం రసాబాసగా సాగింది. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలకు కన్వీనర్లు ఏర్పాటు చేయడంపై టిడిపి సభ్యులు కౌన్సిల్ సమావేశంలో నిరసన తెలుపుతూ చైర్‌పర్సన్ పోడియం ముందు బైటాయించారు. అదేవిధంగా పట్టణంలో ఫించన్ల తొలగింపుపై కౌన్సిల్ సభ్యులు ప్రశ్నించగా వాటికి సమాధానం ఇవ్వకుండానే చైర్‌పర్సన్ ఇంద్రజ కౌన్సిల్ సమావేశాన్ని ముగించారు. కౌన్సిల్ నిర్వహణ తీరుపై సభ్యులు మండిపడుతూ బయటకు వచ్చి నినాదాలు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సచివాలయాలకు కన్వీనర్లను నియమించడం ఏంటని ఇది ప్రజాస్వామ్య విధానానికి అవరోధమంటూ ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం కన్వీనర్ల ఎంపిక రాజకీయ లబ్ధి కోసమేనని వారు అన్నారు. అదేవిధంగా కౌన్సిల్ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడి మాతృమూర్తి మృతిపై సంతాపం తెలిపారు. ఇదిలా వుండగా గత మూడు నెలలుగా ప్రతి కౌన్సిల్ సమావేశం నిమిషాల వ్యవధిలోనే ముగుస్తుండడం గమనార్హం. పట్టణ అభివృద్ధి, సమస్యలపై కౌన్సిల్‌లో చర్చించకుండా తూతూమంత్రంగా నిర్వహించడంపై పలువురు కౌన్సిలర్లు మండిపడుతున్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లు చూపుతున్న విద్యార్థులు

**పరిగి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని శ్రీరంగరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు అందించిన ట్యాబ్‌లు బైజూస్ కంటెంట్‌తో కూడినదని విద్యార్థుల చదువుకు ట్యాబ్‌లో ఎంతో ఉపయోగడతాయని విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, సంజీవప్ప, కమిటీచైర్మన్ కృష్ణారెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 8న హిందూపురంకు అమిత్‌షా..?



**హిందూపురం టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** భారతీయజనతాపార్టీ అగ్రనేత, కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఈ నెల 8వతేదీన హిందూపురం రానున్నట్లు సమాచారం. శనివారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో సత్యసాయి జిల్లా నాయకులకు వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో ఏదో ఒక నియోజకవర్గంలో అమిత్‌షా బూత్ లెవల్ కార్యకర్తల సదస్సు నిర్వహిస్తారని తెలిపినట్లు సమాచారం. అయితే అమిత్‌షా పర్యటనపై ఇంకా పార్టీ అధిష్టానం నుండి స్పష్టత రావాల్సి వుందని పార్టీ నాయకులు తెలిపారు.

## షాలేమ్ బ్రదరన్ అసెంబ్లీక్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌లు ఆవిస్కరిస్తున్న పాస్టర్లు

**గుమ్మఘట్ట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** షాలేమ్ బ్రదరన్ అసెంబ్లీ ప్రార్థన మందిరం క్యాలెండర్ 2023 సంవత్సరం క్యాలెండర్‌ని రాయదుర్గం పట్టణంలోని షాలేమ్ మినిస్ట్రీస్ నాయకులు జాన్ పాల్ సంఘ కాపరి జాన్సన్ సువార్తకులు గిడియన్ బైబిల్ సొసైటీ కోఆర్డినేటర్ సాలోమెనురాజు, రామాంజినేయులు, మారెన్న, దేవరాజు, గోవిందులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌గా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండూరులో ట్యాబ్‌లు పంపిణీ

**లేపాక్షి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు సిద్ధార్థలు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషరిగి ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించేందుకు ట్యాబ్‌లను అందచేయడం జరుగుతోందన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్యాంశాల్లో శాస్త్రీయ దృక్పథంతో అభ్యసించాలన్నారు. అనంతరం 43 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల, కమిటీ చైర్మన్ ఎర్రపరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన మంజునాథ్

**గుడిబండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కె.నాగేపల్లి గ్రామంలో మంజునాథ్(27) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కెఎన్ పల్లి గ్రామానికి చెందిన సన్న లింగప్ప కుమారుడుమంజునాథ్ ఇంటి అవసరాలకు చేసిన అప్పులు, అప్పుడప్పుడు వేరుశెనగ పంటకు చేసిన పాత అప్పులను తీర్చుటకు స్తోమత లేక మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది చనిపోవాలనే ఉద్దేశ్యంతో వారి ఇంటిలో ఉన్నపై కప్పు సిమెంట్ తీరుకు తన పంచెతో ఉరివేసుకుని చనిపోయాడని గుడిబండ పోలీసులు తెలిపారు. ఎఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మృతుని తల్లి పుట్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాహనాలకు బహిరంగ వేలం

### - రూ.8,13,000 ప్రభుత్వానికి ఆదాయం

**రొద్దం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి జిల్లా రొద్దం పోలీసు స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 42 ద్విచక్రవాహనాలు, 3 కార్లు, 2ఆటోల వేలం పాట శనివారం సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశాల మేరకు పెనుకొ ఒడ డిఎస్పీ హుస్సేన్ పీరా , సెబ్ ఎక్సైజ్ సూరింటెండెంట్ రవికుమార్, సెబ్ సిఐ సుబ్బారెడ్డి రొద్దం ఎస్ఐ నాగస్వామి లు రొద్దం పోలీసు స్టేషన్‌లో ఉంచిన వాహనాలకు బహరంగ వేలం నిర్వహించారు. వాహనాల వేలంలో పాటదారులు పాట పాడి వాహనాలకు నిర్ణయించిన ధర మొత్తం చెల్లించారు. ఈ సందర్భంగా వాహనాల వేలం ద్వారా ప్రభుత్వానికి రూ. రూ.8,13,000 ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు.

## విద్యలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం



విద్యార్దులకు ట్యాబ్‌లు పంపిణి చేస్తున్న సర్పంచు

**బత్తలపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారని దంపెట్ల సర్పంచు కరుణాకరనాయుడు అన్నారు. శనివారం దంపెట్ల పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న విద్యార్దులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన సర్పంచు మాట్లాడుతూ విద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి కోట్లాధి రూపాయలు వెచ్చిస్తున్నాడన్నారు. విద్యార్దులు మరింత మెరుగైన విద్యను అభ్యశించాలన్నారు. అనంతరం విద్యార్దులకు ట్యాబ్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెకరట్రి భారతి, ఉపాధ్యాయులు విశ్వనాధ్‌గుప్తా, మహేష్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికు ముస్తాబైన శ్రీ లక్ష్మినరసింహుని ఆలయం

### -2వ తేదీన కోవిడ్ నిబంధనల మధ్య ఉత్తర ద్వార దర్శనాలు



పెన్నహోబిళంలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయం



శ్రీ లక్ష్మినరసింహుని మూలవిరాట్

**ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మినరసింహుని ఆలయం 2వ తేదీన సోమవారం జరిగే వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముస్తాబైంది. ఉత్తర ద్వారా దర్శనానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు, మంచినీటి సౌకర్యం, ప్రసాద వితరణకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు ప్రతిఒక్కరూ ముఖాలకు మాస్కులు ధరించి తప్పక కోవిడ్ నిబంధనలు పాటించాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

### -అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్ష



**ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** జిల్లా ప్రజలకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ శాంతులు, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో బడుగు బలహీన, పేద ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నూతన సంవత ్సరంలో అన్ని వర్గాల ప్రజలు అభివద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఆఫీస్ ఆటోమేషన్, ల్యాండ్ సర్వే కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

### -ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ

**ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** ఆఫీస్ ఆటోమేషన్, ల్యాండ్ సర్వేయింగ్ కోర్సుల్లో చేరడానికి ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 9వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ కోరారు. శనివారం ఆయన ఆఫీస్ ఆటోమేషన్ కోఆర్డినేటర్ జి.సురేష్, ల్యాండ్ సర్వేయింగ్ కో ఆర్డినేటర్ పి.రామానాయుడుతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర శాస్త్ర సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు కళాశాలలో ఆఫీస్ ఆటోమేషన్ (ఎంఎస్ ఆఫీస్) ల్యాండ్ సర్వేయింగ్ కోర్సుల్లో ఈనెల 17వ తేదీ నుండి 4 నెలలపాటు శిక్షణ కొనసాగుతుందన్నారు. ల్యాండ్ సర్వేయింగ్‌లో శిక్షణ పొందినవారు వివిధ రకాల సివిల్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీల్లో పనిచేయడానికి అవకాశం ఉంటుంద న్నారు. ఆఫీస్ ఆటోమేషన్ కోర్సు చేసిన వారికి ఎనో ్న రకాల ఆఫీస్ ఉద్యోగాలకు, స్వయం ఉపాధికు తోడ్పడుతుందన్నారు. కోర్సుల్లో చేరి శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు కోర్సు ఫీజు 6,000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ఎస్.బి.టి.ఇ. ఆంధ్రప్రదేశ్ నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్ విడుదల చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కోర్సుల్లో చేరడానికి 10వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిఒక్కరూ అర్హులన్నారు. డిప్లొమో చేసినవారు, బీటెక్ చదివినవారు, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి ఎక్కువ ఉపాధి అవకాశాలలో ఈ సర్టిఫికేట్‌తో ప్రాధాన్యత పొందవచ్చన్నారు. ఇతర వివరాలకు మొబైల్ నంబర్లు 99497 46112, 77801 95988కు సంప్రదించాలని సూచించారు.

## పెన్నహోబిళంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

### -కోవిడ్ నివారణకు ఆయుర్వేద మందులు పంపిణీ



రోగులను పరీక్షిస్తున్న సీనియర్ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ

**ఉరవకొండ, డిసెంబర్ 31 ప్రభాత వార్త :** మండ పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయ ఆవరణంలో శనివారం ఉరవకొండ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.యండి.షఫీ ఆలయానికి వచ్చే భక్తులకు, రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 65 మందికి కోవిడ్ నివారణ మందులతో పాటు జ్వరం, చర్మ రోగాలు, కీళ్ళ నొప్పులు, దగ్గు, జలుబు ఉబ్బసం తదితర రోగాలకు ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.యండి.షఫీ మాట్లాడుతూ పచ్చి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గింజలు ఆహారంలో తీసుకోవాలని, గోరు వెచ్చని నీరు తాగాలని, ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. దీర్ఘ ఆయుష్షు చేకూరడానికి, వ్యాధులు దరిచేరకుండా చూసుకోవడానికి ధ్యానం, ప్రాణాయామం, యోగ చేయాలన్నారు. కాగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ సందర్శించి వైద్యం పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల సిబ్బంది మహేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షులు స్వర్ణ ప్రవీణ్‌కుమార్



కార్యదర్శి శ్రీరాములు

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** స్థానిక బెంచ్ కొట్టాలలోని ప్రసిద్ధ శ్రీకోదండరామస్వామి దేవాలయం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షునిగా స్వర్ణ ప్రవీణ్‌కుమార్, కార్యదర్శిగా ఒఎ శ్రీరాములు ఎన్నికయ్యారు. శుక్రవారం అధికారికంగా నిర్వహించిన ఓటింగ్‌లో అధ్యక్షులు 38, కార్యదర్శి 20 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అనంతరం వారు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయం అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న రాములరాయల్

**గుంతకల్లు టౌన్, డిసెంబర్ 31 ప్రభాత వార్త :** మండలంలోని వైటిచెరువు గ్రామంలో ఆటో ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి రాములరాయల్ అన్నారు. శనివారం గ్రామానికి వెళ్లి మృతుల, గాయపడిన వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయపడిన వారికి 3 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఉచిత వైద్యం అందించాలని, అలాగే మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, నాయకులు గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## యోగివేమన జయంతిని సెలవు రోజుగా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేసిన రెడ్డి జెఎసి



రెడ్డి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్‌రెడ్డి

**గోరంట్ల, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** యోగివేమన జయంతిని ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటిస్తూ జిఒ జారీ చేసినందుకు శనివారం రెడ్డి జెఎసి తరుపున ఆంధ్రప్రదేశ్ రెడ్డి జెఎసి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమారెడ్డి చేసిన సేవలు ఎనలేనివన్నారు. సమాజంలో అసమానతను పోగొట్టి జనులంతా ఒక్కటేనని చాటి చెప్పారని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### -ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపిపి



ట్యాబ్‌లు పంపిణీ చేసిన దృశ్యం

**గోరంట్ల, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టపడి చదవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను, డిజిటల్ విద్యను అందించడానికి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు అందించడం జరుగుతోందని ఎంపిపి ప్రమీలమూర్తి తెలిపారు. మండలంలోని కొండాపురం హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒగోపాల్‌నాయక్,ఉపాధ్యాయ సిబ్బంది, సర్పంచుఅనిత వెంకటరమణ, ఎంపిటిసిసునంద జయచంద్రారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘంనాయకులు సుకుమార్‌గుప్తా, మాజీచైర్మన్ వెంకటరమణమ్మ, అక్బర్, ఆనంద్, బయపరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్దార్



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ రంగనాయకులు

**గోరంట్ల, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** గోరంట్ల తహశీల్దార్ రంగనాయకులు, డిప్యూటి తహశీల్దార్ రెడ్డిశేఖర్ చేతుల మీదుగా వార్త విలేకరి శివారెడ్డి ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయంలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అక్షరం ఆయుధంగా ప్రజల మన్ననలు పొందుతున ్న వార్త దినపత్రిక మరింత ఎత్తుకు ఎదగాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో విఆర్ఒలు అశోక్‌కుమార్, అనిల్‌కుమార్, సల్మాన్‌లతో ఇతర విఆర్ఒలు, విఆర్ఎలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కండక్టర్ మృతి



మృతి చెందిన కండక్టర్ నారాయణ (ఫైల్‌ఫోటో)

**గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** గుత్తి ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నారాయణ (57) గుండెపోటుతో మృతి చెందాడు. రెండు రోజుల క్రితం ఆయన గుండెపోటుతో అస్వస్థతకు గురికాగా కర్నూల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల కార్మిక సంఘం నేత రాముడు, తోటి ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు.

## నింబంధనలు అతిక్రమిస్తే చర్యలు - సిఐ వెంకటరామిరెడ్డి



సిఐ వెంకటరామిరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాత్రి 10 గంటల తరువాత దకాణాలు మూసివేయాలన్నారు. బహిరంగప్రదేశాల్లో కేక్ కట్ చేయడం, వాహనాలకు సైలెన్సెర్లు తీసివేసి నడపడం వంటివి నిషేధమన్నారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులుగుంపులుగా తిరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గుడిబండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మోరుబాగిల్, పిసిగిరి గ్రామాల్లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి భూతరాజు, స్థానిక సర్పంచు డిఎల్ ఎంజారేగౌడ్, ఎంపిటిసిలు రామచంద్ర, రాజ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసి విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే జగనన్న విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అత్యధికంగా ఖర్చు చేస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులకు మన గ్రామాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఎంజారేగౌడ్; ఎంపిటిసిలు రామచంద్ర, రాజ్ కుమార్, ఎస్‌యంసి చైర్మన్ పిఎన్ నాగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

04ATP31_04ATP31.qxd 31-12-2022 PM 11:04 Page 1



# మున్సిపల్ సమావేశం రభస.. రభస..

## - తొలిసారిగా సమావేశమైన అసలైన కౌన్సిలర్లు

మడకశిర టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

పట్టణంలోని నగర పంచాయితీ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సమావేశంలో ప్రధానంగా గతంలో జరిగిన సామవేశంకు భిన్నంగా శనివా రం కౌన్సిల్ సమావేవం వాడివేడిగా రచ్చరచ్చతో సాగింది. గతంలో సతులకు బదులు పతులు తల్లికి బదులు తనయులు అధిష్టించి సమావేశాన్ని తూతూ మంత్రంగా నిర్వహిస్తూ వస్తుండేవారు. అయితే శనివారం జరిగిన సమావేశం మాత్రం తద్విరుద్దంగా ఎన్నికల్లో గెలుపొందిన అసలైన కౌన్సిలర్లు సమావేశానికి హాజరై నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు స్థానికేతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ విధులకు హాజరవుతున్న తరుణంలో ఎట్టకేలకు ఆలస్యంగా ఆయినా ప్రారంభమైంది. ప్రారంభం తొలతలోనే అధికారులు సమావేశంలో అజెండాను పేర్కొన్న లోపే వివిధ సమస్యతో ప్రతిపక్ష పార్టీకి చెందిన ఐదు మంది కౌన్సిలర్లు ఏకధాటిగా ప్రశ్నల వర్షం కురిపిస్తూ అధికారులకు నిలంధించారు. మీరు మాట్లాడుతుండగానే అధికార పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు ఇదే తరహాలోనే వారు సైతం అధికా రులపై గజమెత్తడం విశేషం. పాలక ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రశ్నలను సందిస్తున్న తరుణంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి జోక్యం చేసుకుని కేవలం సమావేశంలో కౌన్సిల్ సభ్యులు పాల్గొని సమస్యలు వివరించాలని పేర్కొంటుండగా తాము పదవులు చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు ఈ నిబంధనలలో ప్రారంభం నుంచి అమలు చేయలేదని ప్రతిఘటించారు. మున్సిపల్ చైర్మన్ లక్ష్మి నరసింహా కాగా ఆమె తనయుడు నేటివరకు ప్రతినిధ్యం వహిస్తున్న తరుణంలో అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించారని ప్రశ్నిస్తూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఇప్పుడు ఎందుకు కొత్త నిబంధనలు విధిస్తున్నారు. ఈ విషయంలో కమిషనర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం కొత్తగా జీవోను అమలు చేయాలంటే విడుదల చేయడంతో నేటి నుంచి నేటి నుంచి అమల్లోకి తీసుకొ చ్చామని తెలిపారు. ఇందుకు పలువురు కౌన్సిలర్ల భార్యల తరపున వచ్చిన భర్తలు మాట్లాడుతూ.. తలతగా క్షమించండి నిబంధనలు తెలియకే వచ్చాము ఇక నుంచి రామని పేర్కొంటూనే ఈ సమావేంలో లక్ష్మినరసమ్మ ఉండేలా చూడాలని సభ్యుల డిమాండ్ చేశారు. అనంతరం పలువురు సతులపతులు మాట్లాడుతూ.. హిందూపురం రోడ్డులో అనుమతులు లేకుండా అనధికారికంగా వెలసి ఉన్న ఈ విషయాన్ని సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకొని పోయిన ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వీటి తోపాటు నగర పంచ యాతీలో నిబంధనల సాకుతో నూతనంగా నిర్మించే ఇల్ల నిర్మాణాల కు ఎందుకు అడ్డుపడుతు న్నారని ప్రశ్నల వర్షం కురిపిం చారు. అదే విధంగా వ్రజపాలెం గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని పరిష్కరించాలని పలు మార్లు అధికా రుల దృష్టికి తీసుకుని పోయినా నేటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయలే నప్పుడు ఎందుకు సమావేశాలు నిర్వహ ఇస్తారు. సమస్య పరిష్కారం చేతకాక పోతే ఇక్కడి నుంచి వెళ్లిపోండి అంటూ అధికారులకు సభ్యులు హెచ్చరించారు. ఇదిలా ఉండగా కమిషనర్గా బాధ్య తలు చేపట్టి దాదాపు మూడు నెలలపైన గడిచిన నేటికీ ఏ ఒక్క వార్డులోనూ పర్యటించిన దాఖ లాలు లేవని సభ్యులు తీవ్రంగా మండి పడ్డారు. మొత్తం మీద శనివారం జరిగిన నగర పంచాయితీ కౌన్సిల్ సమావేశం ప్రజాభవృద్ధి కార్యక్రమాలపై సమావేశం జరుపుకుంటూ కేవలం అధికారుల అనుసరి స్తున్న విధి తీరుపై పాలక ప్రతిపక్షంలో సభ్యులు దుమ్మెత్తి పోయడంతో సరిపోయింది తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆరోపణలు ప్రచార బోనాలతో సమావేశం ముగించారు. భవిష్యత్తులో జరిగే సమావేశం లో అయినా నగర పంచాయితీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి పరుగులు ఎక్కిస్తారేమో అని వేచి చూడాల్సి ఉంది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ, రామచం ద్రారెడ్డి,కోఆప్షన్ మెంబరు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి

# పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు

## - అభివృద్ధి ఎక్కడ జరగలేదో చూపండి.. చర్చకు సవాల్ - చైర్మన్ ఉమర్ ఫరూక్ - పక్షపాత ధోరణి అవలంభిస్తున్నారు - తేదేపా కౌన్సిలర్ శోభన్ సప్తగిరి - వాడి వేడి కౌన్సిల్ అత్యవసర సమావేశం

పెనుకొండ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలో పార్టీలకతీతంగా అన్ని వార్డులలోనూ అభి వృద్ధి పనులను చేపడుతున్నామని పెనుకొండ నగర పంచాయితీ చైర్మన్ ఉమర్ ఫరూక్ అన్నారు. శనివారం నగర పంచాయితీ కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ శోభన్ సప్తగిరి మాట్లాడుతూ.. కౌన్సిల్ ఏర్పడి 15 నెలలు కావస్తున్న ఎక్కడ కూడా అభివృద్ధి కనపడ లేదన్నారు. తెలుగు దేశం కౌన్సిలర్లను చిన్న చూపు చూస్తున్నారని వారి వార్డుల పరిధజలో వీధిలైట్లు పారిశుద్ధ్య పనులు సైతం చేపట్టడం లేదని విమర్శించారు. వీధిలై ట్లు సైతం తన సొంత డబ్బుతో ఏర్పాటు చేశానని, ఇప్పటి వరకు కేవలం నాలు గు వీధజలైట్లే మున్సిపల్ సిబ్బంది వేశారని ఆయన ఆరోపిం చారు. చైర్మన్ స్పందిస్తూ కౌన్సిల్ ఏర్పడి నప్పటి నుంచి అన్ని వార్డుల పరిధిలో అభివృద్ధి పనులు దశలవారీగా చేపడుతున్నామన్నారు. ఎవరు కూడా పక్షపాత ధోరణి తో వ్యవహరించడం లేదన్నారు. మూడో వార్డు పరిధిలో ఇంటి, కుళాయి పన్నులు చెల్లించలేదని, అభివృద్ధి పనులు జరగాలంటే పన్నులు చెల్లించా ల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వార్డు పరిధిలో ఇప్పటి వరకు 20 శాతం మా త్రమే పనులు వసూలు అయ్యాయని, అక్రమ కళాయిలు క్రమబద్దీ కరిం చుకునేందుకు డిపాజిట్లు కూడా చెల్లించలేదని ఆయన వివరించారు. మీ పరిధిలో ఉన్న బకాయిలను కట్టించేందుకు కౌన్సిలర్గా గౌరవ చూపాల న్నారు. ఆ వార్డు పరిధిలో వసూ లైన పన్నుల మొత్తాన్ని ఆ వార్డు పరిధి లోనే అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తామని చైర్మన్ వివరించారు. వార్డులలో అభివృద్ధి పనులు చేశామని, ఎక్కడ అభి వృద్ధి పనులు జరగలేదో చూపాలని అందుకు అవసరమైతే చర్చకు మేము సిద్ధమని చౌర్మన్ కౌన్సిలర్కు సవాల్ విసిరారు. నగర పంచాయితీ అభివృద్ధి పథంలో నడవాలంటే సకాలంలో పన్నులు చెల్లించాలని ప్రజలకు అవసరమైన మౌలిక ఈ పన్నులు అవస రమవుతాయని కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ అన్నారు. బాబయ్య స్వామి ఉరుసులో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా తాగునీటి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు, వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం పలు అజెండా అంశాలను సభ్యుల దృష్టికి కమిషనర్ తీసుకొచ్చారు. కౌన్సిలర్లు ఏకగ్రీవంగా అజెండా అంశాలను తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘు నాథరెడ్డి, తయుబ్, శేషాద్రి, రామాంజినేయులు, సద్దాం, భాస్కర్నాయక్, కో ఆప్షన్ సభ్యులు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



టిడిపి కౌన్సిలర్తో వాదిస్తున్న చైర్మన్, కోఆప్షన్ మెంబర్



మాట్లాడుతున్న చైర్మన్

# ప్రతిభకు ఆత్మీయ అభినందన

డి.హిరేహాళ్ డిసెంబరు 31 ప్రభాతవార్త

క్రీడల్లో మరింత ప్రతిభను కనపరచి నేటి యువతరంకు ఆదర్శంగా నిలువాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమాతి నాయకుల బండి క్రిష్టప్ప అభినందించారు. వివరాల్లోకి వెళ్తే అనంపురం నగరంలోని పోలీసు క్రీడామైదానంలో శుక్రవారం జరిగిన వాలీబాల్ పోటీల్లో విజయం సాదించిన ఉరవకొండ సి.ఐ.బోయ శేఖర్ కు ఆత్మీయ అభినందన ఏర్పాటు చేశారు. అధ్యక్షుడి స్వగృహంలో ఆ సంక్షేమ సేవా సమితి సభ్యుల ఆధ్వర్యం లో సమావేశం ఏర్పాటుచేసి కేక్ కట్చేసి పూలమాలలు, శలవాలతో సత్కరి ంచి అభినందనలు తెలిపారు. ఈ సందర్భగా అధ్యలు మాట్లాడుతో క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వం లాంటి ఎన్నో లాబాలు ఉంటాయన్నారు. మన సి.ఐ. గతంలో కబడి, ఇప్పుడు వాలీబాల్ లాంటి క్రీడల్లో పాల్గొని విజయం సాదించడం ఎందరికో స్పూర్తి దాయకమని పోలీసులు నిర్వహంచే క్రీడల్లో పాల్గొని యువ పోలీసులకు స్పూర్తి దాయకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఉపకా ర్యదర్శులు పైతోట రఘు, వాల్మీకి పవన్కు మార్, న్యాయ సలహాదారులు రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, వాల్మీకి యువత హరీష్కుమార్, అజ్జైటైలర్ రఘు, చంద్ర, మీడి యా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సి.ఐ.బోయ శేఖర్ను అభినందిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు



కప్పుతో సి.ఐ.బోయ శేఖర్

# సేవే పరమావధిగా పనిచేద్దాం

డి.హిరేహాళ్ డిసెంబరు 31 ప్రభాతవార్త

సేవే పరమావధిగా పనిచేస్తే ప్రజల మన్ననలు పుష్కలంగా లభిస్తాయని ఫోర్డ్ ఫౌండర్ ప్రెసిడెంటు సుధాకర్ సిబ్బందికి సూచించారు. శనివారం డి.హిరేహాళ్ మండలం హెచ్.సిద్దాపురం గ్రామ సమీపంలో వెలిసిన ప్రసిద్ది చెందిన గవిశిద్దేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆ సంస్థ సభ్యులు డబల్ వెంటేష్ అధ్యక్షతన ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల్లో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫోరం రూరల్ డెవలప్మెంటు సంస్థ 32 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భగా యానివల్ సమావేశం నిర్వహించారు. ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ సంస్థ ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల్లో 2023 సంవత్సరంలో నిర్వహించాల్సిన ప్రజా సేవా కార్యక్రమాల గుంరించి చర్చించారు. ఇందులో పలువురు పెద్దలకు సన్మానం చేయడం జరిగింది. వచ్చే ఏడాది డైలీ డిస్ట్రిబ్యూషన్, సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఇందులో ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్లు బద్రిష్ రామప్ప, లక్ష్మినారాయణ, రంగప్ప, శ్రీనివాసమూర్తి, నారాయణప్ప, హులిగప్ప, మహేష్, అశ్వత్తనారాయణ, రమేష్, విజయకుమార్, వెంకటేష్, కవిత తది తరులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలు వివరిస్తున్న ఎన్జీఓ సభ్యులు

# రైతులను రాజుగా చూడాలన్నదే ప్రభుత్వద్యేయం మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం డిశంబర్ 31 ప్రభాతవార్త,

రైతులను రాజుగా చూడాలన్నదే జగనన్న ప్రభుత్వ ద్యేయంఅని స్త్రీశిశు సంక్షమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.మండలంలోని తీటకల్లు గ్రామంలొ గడపగడపకు వైసీపి కార్యక్రమంలో పాల్గోన్న మంత్రి రైతుల పొలాలలోకి వెళ్ళి టమోటా తీస్తున్న రైతులను పలకరించి రైతుల కష్టాలను తెలుసుకొన్నారు.అనంతరం గడపగడపకు తిరిగి ప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకొన్నారు.అనంతరం అంగన్వాడి కేంద్రం లోకెళ్ళి చిన్నపిల్లలతో మాట్లాడారు పిల్లలకు ఫౌష్టికాహారం అందుతున్నాయా అని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం సచివాలయ తనికీచేసి రికార్డులను పరి శీలించారు.ఈ కార్యక్ర మంలో మండల నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు



రైతులతో మాట్లాడుతున్న మంత్రి

# విధులలో నిర్లక్ష్యం వహించే వైద్యులపై చర్యలు చరేపట్టండి - జడ్పి చైర్మన్ గిరిజమ్మ

అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

జిల్లాలో 24 గంటలపాటు పనిచేయాల్సిన ఆసుపత్రుల్లో కూడా 8 గంటలు కూడా వైద్యులు అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పి సమావేశ మందిరంలో గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం, స్థాయి సంఘం సమావేశాలలో చైర్మన్ గిరిజమ్మ అధ్యక్షతన శనివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా కేసులు పెరుగుతాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆక్సీజన్ ప్లాంట్లు, వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు, టెస్టుల నిర్వహన వంటి వాటిపై ముందస్తు చర్యలు తీసుకోవాల ని సూచించారు. అంతేకాకుం డా ప్రతి ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండేలా చూ డాలని ఆదేశించారు. అదేవి ధంగా మందుల కొరత లేకుం డా చర్యలు చేపట్టాలని సూచిం చారు. అదే విధంగా విద్యాశా ఖపై సమీక్షిస్తు ఉపాధ్యా యుల కొరత ఉన్న పాఠశాల్లో ప్రత్యామ్నాయంగా ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్ర మంలో జడ్పి సిఇఒ భాస్కర్రెడ్డి, పలువురు జడ్పిటిసిలు అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ గిరిజమ్మ

# విద్యా రంగ అభివృద్ధికి సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత

## - ట్యాబ్ల పంపిణీలో వైసీపీ నేత అనంత చంద్రారెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని తపోవనం ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ట్యాబులను అనంత చంద్రారెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం ముఖ్యమంత్రి విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారన్నారు. కార్పోరేట్కు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలోల విద్య లభిస్తుండటం వల్ల అనేక పాఠశాలల్లో సీట్లు లేవని బోర్డులు పెట్టు రీతిలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్రెడ్డి, ఉమ్మడి మధన్మోహన్రెడ్డి, మల్లెల వేణు, బి.మదన్ మోపాన్రెడ్డి, ఎంపిటి సిలు నాగేంద్ర, శృతి, నాయకులు పురుషోత్తంరెడ్డి, రామాంజులరెడ్డి, రామలింగయ్య, పుల్లారెడ్డి, అమర్నాథ్రెడ్డి, వెంకటేష్తోపాటు పాఠశా లల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబులను పంపిణీ చేస్తున్న అనంత చంద్రారెడ్డి

# విద్యా రంగానికి ప్రధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్

## - ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి

అమరాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పటి నుంచి విద్యారంగానికి అత్యధిక ప్రధాన్యత ఇస్తున్నట్లు అందులో భాగంగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేపట్టి సాంకేతిక పరిజ్ఞానంతో కూడి విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి తెలిపారు. మండలంలో అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బసవన్న పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలయోగి గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమం శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రకుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, మోడల్ స్కూల ప్రిన్సిపాల్ ఓబులపతి తదితరులు పాల్గొనా న్నరు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపి ఈరన్న, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజీత్కుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు చిక్కన్న, మంజునాథ్, త్రి లోక్నాథ్ తదితరులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యా బులు పంపిణీ చేసి సాంకేతిక పరిజ్ఞాన ంతో కూడి విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. రాష్ట్రం లో విద్యతో పాటు వ్యవసాయ వైద్య రంగాన్ని కూడా అత్యధిక ప్రధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నందు బసవన్నపల్లి సర్పంచ్ నరసింహప్ప, ఎంపిటిసి నరసింహమూర్తి, ఆలుదపల్లి సర్పంచ్ ఈరన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి జగన్

## - ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని కదిరి ఎమెల్యే పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మండలం కాలసముద్రం గురుకుల పాఠశాలలో శనివారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్జగన్ మోహన్రెడ్డిపాలనలో విద్యా వ్యవస్థకు సరికొత్త రూపురేఖలను దిద్ది, విద్యా ర్థిని విద్యార్థుల భవిష్యత్తుకు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నాడునేడు పథ కం ద్వారా అత్యాధునికమైన వసతులతో కూడిన పాఠశాలలను అందు బాటులోకి తీసుకొచ్చారన్నారు. కార్పోరేట్పాఠశాలకు ధీటుగా ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించే దిశగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కార్పోరేటర్స్థాయి స్టాండర్స్తో బై జూస్యాప్ అనుసం ధానంతో ఈ ట్యాబులను విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకొచ్చా రన్నా రు. ప్రభుత్వ, ఏయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ రూ. 688 కోట్ల రూపాయలతో ఈ ట్యాబుల ను ముఖ్యమంత్రి పంపిణీ చేస్తున్నారన్నారు. పేద మధ్య తరగతికి చెందిన విద్యా ర్థులు ఎక్కడా రాజీ పడకుండా ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని ట్యాబులతో విద్యా బోధనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జగనన్న కలలు గన్న ఉన్నత శిఖరాలను ప్రతి విద్యార్థి అధిరోహించాలంటే కష్టపడి కాకుండా ఇష్ట పడి చదవాలని విద్యా ర్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్రెడ్డి, కన్వీనర్ ఓం ప్రకాష్, సర్పంచు లలితమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ దాదాపీర్, ఉపాధ్యాయులు ముభారక్, బాబ్జాన్, బికారీ, లోకేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ట్యాబులను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

# భవిష్యత్తు తరాల కోసం వెదురు మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిద్దాం

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మనకోసమే కాకుండా భవిష్యత్తు తరాలకోసం కూడా వెదురుమొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిద్దామని ఎమ్మె ల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శనివారం ఆమె 2022 సంవత్సరం చివరి రోజున పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నేడు కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నాం, ఈసందర్భంగా నూతన సంవ త్సరం శుభాకాంలు తెలిపే సందర్భంలో గడిచిన మూడేళ్లుగా ఒక సాంప్రదాయాన్ని పాటిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆ విషయం ప్రజలందరికీ తెలిసిందే గతంలో పూలు, బొకేలు, స్వీట్లు బదులుగా నియో జక వర్గంలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, చిన్నారులకు పౌష్టికా హారం, అంగన్వాడీ కేంద్రాల్లో మునగమొక్కలను పెంచేందుకు స్వీకరిం చామని, ఈ సారి మరో కొత్త అంశాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నామన్నారు. పర్యవంణానికి ఎంతో మేలు చేసే వెదురు చెట్లు, అంతేకాకుండా వెదురు ఉత్పత్తులకు చాలా గిరాకీ ఉంటుందని, ఇది భవిష్యత్తుతరాలకు ఆర్థిక ంగా లాభదాయ కంగా ఉంటుందన్నారు. మహా రాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఛత్తీష్ఘడ్ వంటి రాష్ట్రాల్లో వెదురు విసారంగా పండిస్తున్నారని, కావున మన కోసమే కాకుం డా భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఒక్కరూ వెదురు మొక్కల పెంపకాన్ని ప్రోత్సహి ద్దా మన్నారు.



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నిరుపేదల సొంటింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా శనివారం కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్ల పల్లి పంచాయితీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 40 కుటుంబాలకు ఎమ్మెల్యే చేతులు మీదుగా ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేద అర్హులైన వారికి సొంతింటికల నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో పేద, మధ్యతరగతికి చెందిన అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటిపట్టలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. సున్నపుగుట్ట తాండాకు చెందిన 40 కుటుంబాలకు నేడు ఇంటి పట్టాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇచ్చిన ఇంటి పట్టాలు బైపాస్ రోడ్డుకు అతి సమీపంలో ఉన్నాయని ఆ ప్రాంతంలో నేడు ఒక సెంటు స్థలం 10 లక్షల రూపాయలు ధర పలుకుతోందని మీకిచ్చిన ఈ ఇళ్ల పట్టాల 15 లక్షల రూపాయల విలువైన స్థలాన్ని ఈ రోజు మీకు అందజేసి హక్కును కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్కు దక్కిందన్నారు. మరో వారంరోజుల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చిన వారందరికీ ఇంటి నిర్మాణాలు కూడా మంజూరు చేస్తామనిఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కావున అర్హులైన ప్రతి లబ్దిదారులు సొంత ఇంటినిర్మాణం చేపట్టి కలలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మణికంతనాయక్, వైస్ ఎంపిపి ఆదినారాయణ, ఆర్ఐ మున్వర్, విఆర్ఓ ఇనాయతుల్లా, శ్రీనివాసులు నాయక్, నిస్సార్, భాస్కర్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



అనంతపురం నగరంలోని మహరాజ అపార్ట్మంట్లో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకల దృశ్యాలు